# కల్వరి ప్రేమధార

(ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక)



## చిన్న పిల్లలారా,
## యిది కడవరి గడియ

1 యోహాను 2:18

సెప్టెంబర్ - అక్టోబర్ 2024
విడి ప్రతి వెల రూ : 50/-

ఎడిటర్:
డా : యన్. జయపాల్






"చిన్న పిల్లలారా, యిది కడవరి గడియ. క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా. ఇప్పుడును అనేకులైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు" (1 యోహాను 2:18) క్రీస్తు విరోధులు ఎవరు? వారు క్రీస్తుపై తిరుగబడేవారు కాదు గాని; క్రీస్తు నామమును ధరించి, క్రైస్తవ సేవను పాడుచేయువారు; దేవుని బిడ్డలను మోసగించువారు! "ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పనివారునై యున్నారు" (11 కొరింథీ 11:13) అని పౌలు అన్నాడు.

"ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లి యున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (1 యోహాను 4:1) అని అపొస్తలుడైన యోహాను అన్నాడు. ఒక వ్యక్తి తన పరిచర్యను గురించి, తనను గురించి ఆర్భాటము చేస్తున్నాడంటే అతడు క్రీస్తు మహిమను దొంగిలించుచున్నాడని గ్రహించాలి! స్వస్థతలు -స్వస్థతలు, అభిషేకం-అభిషేకం, ఉజ్జీవం-ఉజ్జీవం; ఆశ్చర్య కార్యములు-అద్భుత కార్యములు అంటూ అనేకులను మోసపుచ్చు ఆత్మలు తిరుగుచున్నవి జాగ్రత్త!

"నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్య విషయమైన ప్రేమను అవలంబింపకపోయిరి గనుక, వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచకక్రియలతోను, మహత్కార్యములతోను, దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్నవారిలో సీతాను కనుపరచు బలమును అనుసరించియుండును". (11 థెస్స. 2:7-12 చదవండి!)

పౌలు చెప్పినట్లు "మా బోధ కపటమైనది కాదు, అపవిత్రమైనది కాదు, మోసయుక్తమైనది కాదుగాని సువార్తను మాకు అప్పగించుటకు యోగ్యులమని దేవుని వలన ఎంచబడినవారమై, మనుష్యులను సంతోషపెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నాము. మీరెరిగియున్నట్టు మేము ఇచ్చకపు మాటలనైనను, ధనాపేక్షను కప్పిపెట్టు వేషము నైనను ఎన్నడును వినియోగింపలేదు; ఇందుకు దేవుడే సాక్షి" (1 థెస్స 2:3-5) అన్న రీతిగా ఉన్న బోధలను గమనించండి! అట్టి బోధలను అనుసరించండి! మారుమనస్సు, పశ్చాత్తాపము, హృదయశుద్ధి, కన్నీటి ప్రార్థన, రక్షణానందం, జయజీవితము, క్రీస్తు సారూప్యములోనికి ఆత్మలను నడిపించనివారి విషయమై జాగ్రత్తపడాలి! (మత్తయి 4:17; అపొ. కార్య. 2:37,38; 26:10 చదవండి!).

"అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవు నట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక, ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము (ఎఫెసీ 4:14,15) ---Dr.N. జయపాల్

# కల్వారి ప్రేమధార

ఎడిటర్ : యస్ .జయపాల్ సెప్టెంబర్ - అక్టోబర్ 2024

ఈ పత్రిక ఉచితం కాదు

కల్వారి -40 కనీస వార్షిక విరాళము రూ . 250/- ధార -5

Vol-XXVII ISS-I

Sep-Oct 2024 R.N.I. No.69868/98


## ముఖాముఖి

ప్రభు నందు ప్రియులైన, కల్వారి ప్రేమధార పాఠకులకు,కల్వారి దర్శనం టీవి ప్రోగ్రామ్ ప్రేక్షకులకు,సోషల్ మీడియా వీక్షకులకు శుభమనిచెప్పి వ్రాయుట! మీరు బాగున్నారా!

రాకడ దినపు సూచనలు అన్ని నెరవేరుచున్నవి. యుద్ధముల గురించిన సమాచారం వింటూనే ఉన్నాం. అక్రమము, అన్యాయము విస్తరించుట కన్నులార చూచున్నాము. ఇక కరువులు, నష్టముల సంగతి చెప్పవలసిన అవసరం లేదు!

వర్షములు, వరదల వలన మన తెలుగు రాష్ట్రములకు ఎంతో నష్టం కలిగినది. మరెన్నో రాష్ట్రాలలో, ఇతర దేశములలో కూడా నష్టం వాటిల్లినది. ఈ అంత్యకాలములలో మనము అపాయకరమైన కాలములలో ఉన్నాము.

ఇట్టి సమయములలో మనలను అందరించునది ప్రభువే. ప్రభువే మనకు ఆధారము,ఆదరణ. ప్రతి పోరాటమును జయించుటకు శక్తినిచ్చునది ప్రార్ధన ఒక్కటే. ఎన్ని సహాయములు ఎందరికి చేసిన వాక్య సహాయము చేసినప్పుడే- వాక్యము నన్ను బలపరచినది, వాక్యము నెమ్మది కలుగచేసినది అని జనులు చెప్పగలరు.

అందుకే సోషల్ మీడియా, టెలివిజన్ , వాఙ్మయ పరిచర్యల ద్వారా ప్రతిరోజు దేవుని వాక్యమును పలు విధములుగా అందుంచుటకు ప్రయాసపడుచున్నాము. తెలుగు వారికే గాక ఇతర బాషల వారికి కూడా దేవుని వాక్యమును అందించుటకు ఆరాటపడుచున్నాము. గెట్ టు గెదర్లు ఏర్పాటు చేయుట ద్వారా ముఖాముఖిగా వారిని చూచుటకు, ప్రార్థన ,విజ్ఞాపణములను చేయుటకు ప్రయాస పడుచున్నాము.

ఈ పరిచర్యలు అన్ని కొనసాగించుటకు,మా కొరకు ప్రార్థించండి, మీ విరాళములు, కానుకలు పంపుట ద్వారా మీ వంతు సహకారాన్ని అందించండి

Google Pay / Phone Pe
9500001111

మరిన్ని వివరములకు : 8939393939

### ఈ సంచికలో....


* ఇది కడువరి గడియ
* ప్రభువు కొరకు జీవిద్దాం
* సిలువ మూర్తి శిష్యులు
* వాచ్ మన్ నీ
* బైబిల్ లో చెప్పబడిన పోలికల
* ఇదే అనుకూల సమయం
* బైబిలోని పదాలకు అర్థాలు
* హబక్కూకు గ్రంథము
* విశ్వాస ప్రార్ధన
* జాగ్రత్త సుమీ
* అవసరమైనది ఒక్కటే
* అబ్శాలోము
* ఇది చివరి హెచ్చరికేమో జాగ్రత్త
* అంత్య దినములు
* కల్వారి ప్రచురణలు

ఇంకా ఎన్నో మరెన్నో....



Our Only Address :
Jayapaul Foundations
29, New Colony Road
Velachery,
Chennai - 600 042

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779
(0) 89 39 39 39 39
E-Mail : Enquiry @jayapaul.com
Website: www.jayapaul.org

సంపాదకీయం:

# ప్రభువు! కొరకు జీవిద్దాం

"తాను ఒక దిన ప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీ వృక్షము క్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై - యెహోవా, నా పితరుల కంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థన చేసెను".

(I రాజులు 1 19:4)

మానవునికి అనేక అపేక్షలు కలవు! శరీరాపేక్ష, ధనాపేక్ష, పేరు ప్రఖ్యాతులపై అపేక్ష! అయితే ఈ అపేక్షలన్నియు మనుష్యునికి సంతృప్తిని ఇవ్వలేవు కనుక అన్నీ పొందిన తరువాత కూడా మరణాపేక్షకు మానవులు చోటు ఇస్తున్నారు. మరణాపేక్ష మంచిది కాదు! నీవు ఎప్పుడు జన్మించాలో దేవునికి నీవు చెప్పనట్లే, నీవు ఎప్పుడు మరణించాలో కూడా దేవునికి చెప్పడానికి వీలు లేదు. నీ తల్లి గర్భములో నీవు రూపింపబడక ముందే నిన్ను ప్రేమించిన దేవుడు, నీ కొరకు తనకు కలిగిన ఉద్దేశ్యములు, నీ జీవిత దినములు ఆయనే నిర్ణయించియున్నాడు. నీ బ్రతుకును మార్చుకొని, దేవుని చిత్తములో జీవించుట నీకు మేలు!

ఈనాడు మరణాపేక్షకు చోటు ఇచ్చువారు అనేకులు వారి పాప భారము మోయలేక, వాటి నుండి విడుదలకు ఆత్మహత్యే గత్యంతరమనుకొనుచున్నారు. ఉరి వేసుకొనుట ద్వారా, కాల్చుకొనుట ద్వారా, నీళ్ళలో పడుట ద్వారా, మందులు తినుట ద్వారా తమ ప్రాణాన్ని తీసుకొనగోరువారు ఘోర పాపాన్ని చేస్తున్నారని తెలుసుకోవాలి! "మీరు మీ సొత్తు కారు, విలువ పెట్టి కొనబడినవారు" అని బైబిలు చెప్పుచున్నది (I కొరింథీ 6:19,20).

ప్రియ పాఠకా! నీవు ఈలాంటి తలంపులు కలిగి ఉంటే వెంటనే విడిచిపెట్టు! అనేకులు అపజయము కలిగినప్పుడు ఆత్మహత్యలకు ప్రేరేపించబడుచున్నారు. అయితే కొందరు జయం వచ్చినప్పుడు కూడా శోధనలో పడుదురు. ఏలీయా ఆకాశము నుండి అగ్నిని దింపి అద్భుతముగా దేవుని నామాన్ని మహిమపరచాడు.దుష్టురాలైన యెజెబెలు రాణి 'నీ ప్రాణాన్ని తీస్తాను' అన్నప్పుడు, భయపడి పారిపోయిన ఏలీయా నిరుత్సాహముతో చెట్టు క్రింద కూర్చొని మరణము దయచేయుమని దేవునిని ప్రార్థించెను (Iరాజులు 18:17-19:4)

అయితే కృప గలిగిన దేవుడు అతనిని ఆదరించి, దేవదూత చేత ఆహారము పంపించి ఆహారము పంపించి ప్రార్థన కొండకు నడిపించెను. నీవు కృంగిన వేళలలో, అవిశ్వాసంతో నిండిన వేళలలో దేవుని వాక్యము చదివి ధ్యానించుము! అప్పుడు నీవు దేవుని చిత్తాన్ని తెలుసుకొంటావు. మోకాళ్ళని ప్రార్థించు!


అప్పుడు ఆత్మలో బలపడి, శోధనను జయిస్తావు!నేను ఒక్కడనే రోషము కలిగి ఉన్నానని ఏలీయా అనుకొనెను గాని; నన్ను ప్రేమించి, నా కొరకు రోషము కలిగినవారు ఏడువేల మంది ఉన్నారని ప్రభువు చెప్పినప్పుడు ఏలీయా గ్రహించెను (I రాజులు 19:18). అనేకసార్లు మనము కూడా 'మనము మాత్రమే క్రీస్తు కొరకు బాధలు పడుచున్నాము, జీవితములో సమస్యలు ఎదుర్కొంటున్నాము' అని అనుకొంటున్నప్పుడు; మనవలె శోధనల ద్వారా శోధించబడినప్పటికి జయం సంపాదించినవారు, శ్రమలలో నిలిచి పరలోకం చేరినవారు ఉన్నారని ప్రభువు గుర్తు చేస్తున్నారు.

దేవుడు ఏలీయా కొరకు గొప్ప ఉద్దేశ్యము కలిగి ఉండగా, ఏలీయా బదరీ వృక్షము క్రింద దిక్కులేని చావు కోరుకొనినాడు. ఏలీయాకు దేవుడు నియమించిన పనిని ఈ లోకములో ముగించిన తరువాత దేవుడు అగ్ని రథములను పంపెను. ఏలీయా శరీరముతో పరలోకములో ప్రవేశించే అధికృతను దేవుడు ఇచ్చెను.

మరణాపేక్షతో నిండిన ఓ సోదరా! ఓ సోదరీ!! నీ తలంపు విడిచిపెట్టు! ఒకవేళ మనము జీవించుచున్నప్పుడు యేసుప్రభువు వస్తే; మనము మరణించ నవసరము లేకుండగానే మహిమ శరీరము పొంది, మేఘాల మీద ఆకాశ మండలంలో చేరి, సదాకాలము ఆయనతో జీవించుదుము! ఆయన రాకడ ఆలస్యమైతే నీ శ్రమలలో కృంగిపోక, నీ శోధనలలో నలిగిపోక నిన్ను బలపరచు యేసయ్యయందు విశ్వాసముంచు!

పరీక్షలలో ఫెయిల్ అయ్యానని దిగులుచెందక ప్రార్థించి, మరల ప్రయత్నించు! నీ భర్త వలన లేక నీ అత్త వలన కలిగిన అశాంతి జీవితముతో మరణము కోరక; దీర్ఘశాంతముతో ప్రార్థిస్తూ, ప్రేమ ద్వారా జయించు! అప్పుడు నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభం (ఫిలిప్పీ 1:21) అని చెప్పగలవు!

గనుక ప్రియులారా! బ్రతికినంత కాలము ప్రభువు కొరకు బ్రతుకుదాం! ప్రభువు పిలిస్తే మరణించి ప్రభువు రాజ్యంలో చేరదాం! యస్. జయపాల్





# సిలువమూర్తి శిష్యులు

"ఆయన కొండెక్కి తనకిష్టమైనవారిని పిలువగా వారాయన యొద్దకు వచ్చిరి. వారు తనతో కూడ ఉండునట్లును, దయ్యములను వెళ్ళగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండు మందిని నియమించెను. వారెవరనగా - ఆయన పేతురను పేరు పెట్టిన సీమోను, జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను; వీరిద్దరికి ఆయన బోయనేర్గెసను పేరు పెట్టెను; బోయనేర్గెసు అనగా ఉరిమెడివారని అర్థము. అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి, కనానీయుడైన సీమోను, ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా అనువారు" (మార్కు 3:13-19).

"ఆ దినములయందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి, దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను. ఉదయమైనప్పుడు ఆయన శిష్యులను పిలిచి, వారిలో పండ్రెండు మందిని ఏర్పరచి, వారికి అపొస్తలులు అను పేరు పెట్టెను" (లూకా 6:12,13) అని వ్రాయబడియున్నది. యేసుప్రభువు తనకు శిష్యులను ఏర్పరచుకొన్నప్పుడు రాత్రంతయు ప్రార్థించి తండ్రి చిత్తమును తెలుసుకొని పిలిచెను. ఈ పండ్రెండు మంది జీవితాలను మనము పరిశీలిస్తే వీరిలో ఎవరును పరిపూర్ణులుగా గాని,ప్రత్యేకమైన మనుష్యులుగా గాని కనబడుటలేదు. వీరు మనలాంటి సామాన్యులుగానే యున్నారు.

'దేవుడు ఎటువంటివారినైనా తనకు లోబడినవారిని వాడుకొనగలడు' అని నిరూపించుటకు వీరిని ఎన్నుకొన్నాడు ప్రభువు తన కిష్టమైన వారిని పిలిచెనని వ్రాయబడియున్నది. విద్యలేని పామరులు, సామాన్యమైన జాలరులు, తృణీకరించ బడిన సుంకరులు మొదలగు సామాన్యమైనవారిని ఎన్నుకొని; వారిని పరిపూర్ణులుగా చేసుకొని ఏలాగు వాడుకొనెనో రాబోయే సంచికలలో ధ్యానించబోవుచున్నాము!

ఆయన కొండెక్కి తనకిష్టమైనవారిని పిలువగా వారాయన యొద్దకు వచ్చిరి. వారు తనతో కూడ ఉండునట్లును, దయ్యములను వెళ్ళగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండు మందిని నియమించెను. యేసుప్రభువును అనేకులు వెంబడించి, ఆయనకు శిష్యులుగా యుండగోరి నప్పటికిని

ఆయన కొందరిని ప్రత్యేకించెను. ఎందుకో ఆయన వారిని ప్రేమించెను"ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (I యోహాను 4:19) అన్నట్లుగా ఆయన వారిని ప్రేమించెను. వారి యోగ్యతను చూచి గాని, సామర్థ్యమును చూచి గాని, నేర్పరితనమును చూచి గాని ప్రభువు వారిని ఎన్నుకొనలేదు గాని రాత్రంతయు ప్రార్థనలో గడిపిన తరువాత తండ్రి చిత్తములో తన శిష్యులుగా వారిని ఎన్నుకొనెను. వారు తనతో యుండుటకును, సువార్తను ప్రకటించుటకును, దయ్యములను వెళ్ళగొట్టుటకును అధికారము గలవారిగా ఆయన వారిని ఏర్పరచి వారికి 'అపొస్తలులు' అని పేరు పెట్టెను. అపొస్తలులు అనగా 'పిలువబడినవారు' అని అర్థము!

మొదటిగా ఆయనతో యుండుటకు పిలిచెను. శిష్యులు గురువుతో యుండి గురువు వలె నడుచుకొనవలెను. సమస్తమును విడిచిపెట్టి వారు ప్రభువుతో యుండిరి. ఈనాడు ప్రభువును వెంబడింపదలచుకొన్న మనము మొట్టమొదటిగా ప్రభువుతో యుండుట నేర్చుకొనవలెను. అనగా ఆయన సన్నిధిలో ఏకాంతముగా ప్రార్థించుట, ఆయన వాక్యమును అనుదినము పఠించి ధ్యానించుట, ప్రతి విషయములోను ఆయన చిత్తములో నడుచుకొనుట నేర్చుకొనవలెను.

రెండవదిగా ఆయన సేవకులుగా యుండదలచిన మనము, ఆయన సువార్తను ప్రకటించవలెను. నశించిపోవుచున్న లోకమునకు యేసే రక్షకుడని, యేసు నామములో పాప క్షమాపణ యున్నదని ప్రకటించవలెను. "నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటించవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ. ఇది నేనిష్టపడి చేసిన యెడల నాకు జీతము దొరకునుఇష్టపడకపోయినను గృహ నిర్వా హకత్వము నాకు అప్పగింపబడెను" (Iకొరింథీ 9:16,17).

మూడవదిగా ఆయనతో మనము ఉండుటకు అధికారము పొందవలెను. "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాస ముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12) ప్రభువును అంగీకరించిన మనము కుమారత్వమును పొందుచున్నాము. ఆయనకుఆయన పిలుపునకు లోబడి ఆయనను వెంబడించుట ద్వారా 'ఇదిగో పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడినది' అని చెప్పిన ప్రభువు దయ్యములను వెళ్ళగొట్టుటకును, రోగములను స్వస్థపరచు టకును, సాతానును ఎదిరించుటకును మనకు అధికారము నిచ్చెను.ఈలాగు ప్రభువుచే సిద్ధపరచబడిన ఈ శిష్యుల జీవితములను చదివి,బలపడుదము!

Dr. జయపాల్




ఇంకా మరింత విపులంగా 12 మంది శిష్యులు యొక్క జీవిత చరిత్రలను మీరు చదవగోరినట్లైతే కనీస విరాళము రూ:80/- పంపి పొందుకోగలరు

GPAY:9500001111



# వాచ్ మన్ నీ

## (1903-1972)

వాచ్ మన్ నీ చైనాలోని పూషోలో 1903 నవంబరు 4న ఒక నామకార్థ క్రైస్తవ కుటుంబములో జన్మించెను. అయితే తన 18వ యేట కాలేజీలో చదువుతున్న సమయంలో యేసుక్రీస్తును స్వంత రక్షకుడుగా అంగీకరించి, రక్షించబడెను.

అప్పటి నుండి కాలేజీ చదువుల కంటె బైబిలు పఠనము నకు, సువార్త సేవకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తూ; ఒక విద్యార్థిగా జీవిస్తున్నప్పటికి తన కాలేజీలో అనేకమంది యౌవనస్థులను క్రీస్తు కొరకు సంపాదించెను. తన జీవితమును క్రీస్తుకు సమర్పించుకొని మరెన్నడును ఎటువంటి పరిస్థితులలోను వెనుదిరుగక, యేసు ప్రభువునే వెంబడించెదనని ప్రతిజ్ఞ చేసెను

తనకు 25 సంవత్సరముల వయస్సు వచ్చులోగా దేవుడిచ్చిన గొప్ప తలాంతులు, వరములు అతని వ్యక్తిగత జీవితములోను, పరిచర్యలోను ఫలించుటను ఇతరులు చూడగలిగిరి. అతనిలో ఉన్న ప్రత్యేక తలాంతులలో ఒకటి, మంచి ప్రసంగీకుడుగా పేరు పొందుట; రెండు, మంచి రచయితగా ప్రఖ్యాతి నొందుట! అతని ప్రసంగములలో సువార్త స్పష్టముగాను, సామాన్యముగాను ఉండి; అనేకులు విని సులభముగా గ్రహించుకొనుటకు సహాయపడుచుండెను. అలాగే ఆయన బైబిలు బోధ ఉత్సాహకరముగాను, అనేక ఉదాహరణలతోను, చిరుహాస్యంతోను నిండి ఉండుట వలన వినువారు ఆహ్లాదకరంగా బైబిలు సారాన్ని గ్రహించేవారు.

వాచ్మన్ నీ తన పరిచర్య ద్వారా అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు, తాను వెళ్ళలేని స్థలాలకు దేవుని వాక్యము అందించగలుగునట్లు 'ఉజ్జీవము' అనే పత్రికను తన సేవ ప్రారంభములోనే ప్రచురించుట ప్రారంభించెను. ఆ తరువాత ఆ పత్రికకు 'క్రైస్తవుడు' అను పేరు మార్చి, అనేకులకు అందునట్లు కొనసాగించెను. 'ఆత్మానుసారుడైన మనుష్యుడు', 'సహజ క్రైస్తవ జీవితము' మొదలగు ఆయన రచనలు నేటివరకు అనేక క్రైస్తవులకు ఆశీర్వాదకరముగా ఉన్నవి!

క్రైస్తవ సంఘాలలో ఉన్న విభజనను చూసి ఆయన విచారిస్తూ; సంఘము ఒక కుటుంబముగా ప్రేమ, ఐక్యతలు కలిగి ప్రార్థనతో జీవించాలని తెలియజేస్తూ; అట్లు ఆయా స్థలాలలో 'చిన్న మంద' అని పిలువబడే సంఘాలను కట్టెను. 'నా కొరకు నాకేమీ వద్దు,నా ప్రభువు కొరకు నాకన్నీ కావాలి' అంటూ గొప్ప దేవుని పరిచర్యలో కొనసాగుచుండెను.

ఈలోగా 1941లో జపాన్ వారు చైనాను ఆక్రమించుకొన్నందున క్రైస్తవ సంఘమునకు గొప్ప శ్రమలు ఏర్పడెను.

ప్రభుత్వములో అనేక మార్పులు కలుగు చుండగా, సంఘము మరిన్ని శ్రమలు ఎదుర్కొనగా; వాచ్ మన్ నీ 1952వ సంవత్సరములో చెఱసాలలో బంధింపబడి, విచారణకు పంపబడెను. క్రీస్తు నిమిత్తము అనేక నేరములు మోపబడినవాడై, 15 సంవత్సరములు చెఱసాల శిక్షను అనుభవించెను. చెఱసాలలో ఆయన ఆరోగ్యము ఎంతో క్షీణించినను, విశ్వాస జీవితములో వృద్ధి చెందెను.

శిక్షా సమయం ముగిసినప్పుడు, నీవు బయటకు వెళ్ళిన తరువాత'ఇకను ప్రసంగించను, పరిచర్యను ముగించుకుంటాను' అని వాగ్దానము చేస్తే నిన్ను విడుదల చేయుదుమని కమ్యూనిస్టు అధికారులు వాచ్మన్ నీతో అనిరి. అయితే అది ఎంత మాత్రము వీలుపడదని, తాను దేవుని సన్నిధిలో చేసుకొన్న నిబంధన మరణము వరకు మీరనని వాచ్మన్ నీ ధైర్యముగా ఇచ్చిన సమాధానమును బట్టి అతని చెఱసాల శిక్షను పెంచుటే కాక, మరింత కఠినమైన చెఱసాలకు పంపిరి. ఆలాగు

'బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము' అన్న పౌలు వలె క్రీస్తు నిమిత్తం 20 సంవత్సరములు చెఱసాలలో బంధించబడి, శ్రమలు పొందిన వాచ్మన్ నీ చివరికి ఆ చెఱసాలలోనే తన 69వ యేట అనగా 1972 జూన్ 1వ తారీఖున మరణించి, ప్రభువు సన్నిధికి వెళ్ళెను

--Dr. జయపాల్

## అన్నీ మన మేలుకే!

జాన్ బన్యన్ ను నేరస్థుని బోనులోనికి ఎక్కించినపుడు న్యాయమూర్తి ఈ విధంగా చెప్పాడు- "సువార్త ప్రకటించుట ఆపివేస్తానని నీవు మాట ఇచ్చిన యెడల నిన్ను విడుదల చేయుటకు ఉత్తర్వు జారీచేస్తాను." "అది మాత్రము చేయలేను. సువార్తను ప్రకటించని యెడల నాకు శ్రమ" అని వెంటనే జాన్బన్యన్ జవాబిచ్చాడు. ఫలితము ?- పండ్రెండు సంవత్సరముల జైలు శిక్ష.

జాన్లో కింగ్ నిర్దాక్షిణ్యంగా జాన్బన్యన్ను పండ్రెండేండ్లు ఇంగ్లాండులోని బెడ్ఫోర్ట్ జైలులో ఉంచి, శ్రమల పాలు చేసెను. విడుదల నిమిత్తము జాన్బన్యన్ ఎంతగా ప్రార్థించినను జవాబు దొరకలేదు. కాని దైవకృప దొరికింది. యాత్రికుని ప్రయాణమును ప్రభువు స్వప్నము ద్వారా బయలుపరచెను. ప్రశాంతమైన వాతావరణములో ప్రార్ధనా పూర్వకముగాను, జాగ్రత్తగాను జాన్బన్యన్ దానిని వ్రాసెను

"యాత్రికుని ప్రయాణము" అనే పుస్తకము 1678వ సంవత్సరములో ప్రచురించబడెను. ఇప్పటికి మూడు వందల ఇరవైఐదు సంవత్సరాలుగా అనేకసార్లు అచ్చు వేయబడి ప్రపంచమంతటిలో పరిశుద్ధ గ్రంథమునకు తర్వాత మంచి పుస్తకముగా భావించబడి ఎందరో జీవితాలను ప్రభావితం చేసింది. అనేకమైన భాషలలో తర్జుమా చేయబడినది.

"దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28)



# బైబిల్ లో చెప్పబడిన పోలికలు

(గత సంచిక తరువాయి)

| | |
|---|---|
| ప్రాకారము గల పట్టణముగాను | (యిర్మీయా 1:18) |
| ఇనుప స్థంభముగాను | (యిర్మీయా 1:18) |
| ఇత్తడి గోడలుగాను | (యిర్మీయా 1:18) |
| జీవజలముల ఊటనైన నన్ను | (యిర్మీయా 2:13) |
| వేశ్యవలె క్రీడించుచున్నావు | (యిర్మీయా 2:20) |
| శ్రేష్ఠమైన ద్రాక్షావల్లి వంటి దానిగా | (యిర్మీయా 2:21) |
| నిక్కమైన విత్తనము వలని చెట్టువంటి దానిగా | (యిర్మీయా 2:21) |
| జాతిహీనపు ద్రాక్షావల్లి వలె | (యిర్మీయా 2:21) |
| దోషము మరక వలె | (యిర్మీయా 2:22) |
| త్రోవలలో ఇటు అటు తిరుగులాడు వడిగల ఒంటెవు | (యిర్మీయా 2:23) |
| అరణ్యమునకు అలవాటు పడిన అడవి గాడిదవు | (యిర్మీయా 2:24) |
| దొరికిన దొంగ సిగ్గుపడునట్లు | (యిర్మీయా 2:26) |
| నాశన వాంఛ గల సింహము వలె | (యిర్మీయా 2:30) |
| అరణ్యము వలె | (యిర్మీయా 2:31) |
| గాఢాంధకార దేశము వలె | (యిర్మీయా 2:31) |
| ఎడారి మార్గమున అరబి దేశస్థుడు కాచియుండునట్లుగా | (యిర్మీయా 3:02) |
| వ్యభిచార స్త్రీ ధైర్యము వంటి ధైర్యము | (యిర్మీయా 3:03) |
| స్త్రీ తన పురుషునికి విశ్వాసఘాతకురాలగునట్లుగా | (యిర్మీయా 3:20) |
| అగ్ని వలె కాల్చకుండునట్లు | (యిర్మీయా 4:04) |
| మేఘములు కమ్మునట్లు | (యిర్మీయా 4:13) |
| సుడిగాలి వలె | (యిర్మీయా 4:13) |
| గద్దల కంటె వేగము గలవి | (యిర్మీయా 4:13) |
| ప్రసవ వేదన పడు స్త్రీ కేకలు వేయునట్లు | (యిర్మీయా 4:31) |
| తొలికానుపు కనుచు వేదనపడు స్త్రీ కేకలు వేయునట్లు | (యిర్మీయా 4:31) |
| రాతి కంటె కఠినముగా | (యిర్మీయా 5:03) |
| కాడిని విరిచినవారుగాను | (యిర్మీయా 5:05) |

(సశేషం) బైబిల్ నుండీ సేకరించింది - పాస్టర్ . కిరణ్ కుమార్

# ఇదే
# అనుకూల సమయం

ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము,
ఇదిగో యిదే రక్షణ దినము (2 కొరింథీ 6:2)

కొన్నేళ్ళ క్రితం గ్రీసు దేశాన్ని 'ఆర్కియాస్' అనే రాజు పాలించెను. అతడు బహు స్వార్థపరుడు. ప్రజల అవసరములు, ఇబ్బందులను గూర్చి ఏ మాత్రము పట్టించుకొనెడివాడు కాడు. ఎల్లప్పుడు వినోదముగా గడుపుచు, బాగుగా తినుచు ఉండవలెనన్నది అతని తత్త్వము! భవిష్యత్తును గూర్చి ఆలోచించుట అతని దృష్టిలో తెలివి తక్కువ! కావున ప్రజలు అతనిని ద్వేషించెడివారు. తుదకు వారిలో కొందరు అతని హత్యకై కుట్ర పన్నారు.

దూరమున ఏథెన్సు పట్టణములో గల అతని మిత్రునికి ఈ కుట్ర విషయము తెలిసెను. వెంటనే రాజుకు సమాచారము తెలిపి, ప్రమాదము నుండి తప్పించుకొన వలసినదిగా హెచ్చరించుటకై ఒక ఉత్తరము వ్రాసి "రాజా, రేపు నిన్ను చంపుటకై ఒక పెద్ద కుట్ర పన్నియున్నారు. వెంటనే జాగ్రత్త వహించి తప్పించుకొనుము"యని ప్రాధేయపడెను. అందులో కుట్ర నుండి తప్పించుకొనుటకు ఒక మార్గమును కూడా సూచించెను. వార్తాహరునిచే ఆ లేఖను ఆర్కియాస్కు పంపెను.

ఆ సమయంలో ఆర్కియాస్ ఒక గొప్ప విందును ఏర్పాటుచేయించి, స్నేహితులతో తిని త్రాగుచుండెను. వార్తాహరుడు చాలా దూరము నుండి వచ్చుట చేతను, తన వద్ద రాజునకందవలసిన అతి జరూరైన లేఖ యున్నదని చెప్పుట చేతను అతడు రాజునొద్ద కేగుటకు ద్వారపాలకులు అనుమతించిరి. వాడు రాజు కడ కేగి, "నా యేలినవాడా, ఈ లేఖ పంపిన నీ మిత్రుడు దీనిని వెంటనే చదువవలెనని మనవి చేసెను. దీనిలో గొప్ప ప్రమాదమును సూచించు విషయాలున్నవి" అని సవినయముగా పలికెను. అయితే మద్యముచే మత్తుడైన ఆర్కియాస్ ఆ లేఖను చదువుటకు ఇష్టము లేనివాడై "హహ్హాహ్హా... ప్రమాదకరమైన విషయాలా? రేపు చూద్దాంలే" అని పలికి తిరిగి విందు భోగములందు నిమగ్నమయ్యెను.

పాపం! ఆర్కియాస్కు 'రేపు' అనేది మరల రాలేదు. ఎట్టి హెచ్చరిక లేకుండా హఠాత్తుగా కుట్రదారులు విందు జరుగు భవనమును చుట్టుముట్టిరి. లోపల వినోదము, విలాసము అతి జోరుగా జరుగుచుండెను. మత్తులో మునిగి తేలుచున్న ఆర్కియాస్ పైనను, అతని స్నేహితుల పైనను కోపోద్రేకులైన కుట్రదారులు ఒక్కుమ్మడిగా పడి, కత్తివాతచే వారిని హతమార్చిరి.

రేపేమి సంభవించునో మనకు తెలియదు (యాకోబు 4:14) గనుక నేడే నీ పాపములను దేవుని యెదుట ఒప్పుకొనుము. మారుమనస్సు పొందుము. నీ పాపములను పరిహరించుటకై యజ్ఞమొనరించి, రక్తము చిందించి, మరణించి తిరిగి లేచిన దేవుని కుమారుడైన యేసుప్రభువును నేడే నమ్ముము. నీ ప్రాణమును నేడే యేసుక్రీస్తునందు భీమా చేయుము. అది నీకు క్షేమము! -Dr. జయపాల్

# బైబిల్ లోని పదాలకు అర్థాలు తెలుసుకొందాం!

(గత సంచిక తరువాయి)

| | | | | |
|---|---|---|---|---|
| 1266 | బయల్షాలిషా | = | మూడవ వంతుకు ప్రభువు | (II రాజులు 4:42) |
| 1267 | బయలీసు | = | సంతోషము గలవాడు | (యిర్మీయా 40:14) |
| 1268 | బయలు | = | ప్రభువు, యజమానుడు | (సంఖ్యా 22:41) |
| 1269 | బయలు హామోను | = | జనసమూహము యొక్క ప్రభువు | (పరమ 8:11) |
| 1270 | బయల్జెబూబు | = | ఈగల యజమానుడు | (II రాజులు 1:2,3) |
| 1271 | బయల్పెయోరు | = | తెరవబడిన సందు యొక్క ప్రభువు | (సంఖ్యా 25:3) |
| 1272 | బయల్పెరాజీము | = | ప్రాకారములలో దూరనిచ్చు ప్రభువు | (II సమూ 5:20) |
| 1273 | బయల్బెరీతు | = | నిబంధన యొక్క ప్రభువు | (న్యాయాధి 8:34) |
| 1274 | బయల్మెయోను | = | నివాసస్థలము యొక్క యజమాని | (సంఖ్యా 32:37) |
| 1275 | బయల్సెఫోను | = | జాగురూకత గల ప్రభువు | ( నిర్గమ 14:2) |
| 1276 | బయల్హెర్మోను | = | హెర్మోను యొక్క ప్రభువు | (న్యాయాధి 3:2-4) |
| 1277 | బయశేయా | = | యెహోవా చేసినది | (I దిన 6:40) |
| 1278 | బయల్జెబూలు | = | ఈగల యజమానుడు | (మత్తయి 10:25) |
| 1279 | బయేషా | = | ధైర్యశాలి , తొందరగలవాడు | (Iరాజులు 15:16) |
| 1280 | బర్ యేసు | = | యేసు కుమారుడు | (అపో.కార్య13:6) |
| 1281 | బర్ యోనా | = | యోహాను కుమారుడు | (మత్తయి 16:17) |
| 1282 | బర కీయ | = | యెహోవా ఆశీర్వదించును | (మత్తయి 23:35) |
| 1283 | బరకెయేలు | = | దేవుడు ఆశీర్వదించును | ( యోబు 32:2,6) |
| 1284 | బరబ్బ | = | తండ్రి యొక్క కుమారుడు | (మత్తయి 27:16) |
| 1285 | బర్నబా | = | హెచ్చరించువాడు | (అపో.కార్య 4:36) |
| 1286 | బర్సబ్బ | = | అతిథి సత్కార్యము చేయువాని కుమారుడు | (అపో.కార్య. 1:23) |
| 1287 | బర్జిల్లయి | = | ఇనుపవాడు, బలవంతుడు | (II సమూయేలు17:27) |
| 1288 | బర్తిమయి | = | తీమయి/ఘనుని కుమారుడు | (II సమూ 23:31) |
| 1289 | బర్హుమీయుడు | = | యౌవనుడు | (II సమూ 23:31) |
| 1290 | బర్తొలొమయి | = | తొలొమయి కుమారుడు | (మత్తయి 10:3) |
| 1291 | బర్కోసు | = | రంగు పూయువాడు | (ఎజ్రా 2:53) |
| 1292 | బల దాను | = | కుమారుని అనుగ్రహించెను | (II రాజులు 20:12) |
| 1293 | బవ్వై | = | నా పోకలు, నా కోరికలు | (నెహెమ్యా 3:18) |
| 1294 | బహూరీము | = | యౌవనస్థులు | (II సమూ 3:16) |
| 1295 | బాకా | = | అంగలార్పు, ఏడ్పు | (కీర్తనలు 84:6) |
| 1296 | బాని | = | కట్టబడినది, నా కట్టడము | (II సమూ 23:36) |
| 1297 | బాబెలు | = | గందరగోళము | (ఆది 10:10) |

--- ఎడిటర్



బైబిల్ పఠనం:

# హాబక్కూకు గ్రంథము

## గ్రంథ వివరణ

గ్రంథకర్త : హబక్కూకు
కాలము : క్రీ.పూ. 626-605
అధ్యాయములు : 3
వచనములు : 56
ముఖ్యా వచనములు: 2:4,3:17-19
ముఖ్యాంశము : నీతిమంతుడు విశ్వాసమూలముగా బ్రతుకును

## గ్రంథ విభజన

1వ అధ్యాయము
దేవుని మహోన్నతమైన పరిశుద్ధత
2వ అధ్యాయము
నీనెవె నాశనం
3వ అధ్యాయము
దేవుని తీర్పుకు గుర్తుగా నున్న నీనెవె

హబక్కూకు వృత్తిరీత్యా ప్రవక్త! ఇతడు ప్రార్థనను వాయిద్యములతో పాడదగిన కీర్తనగా మలచి, ప్రధాన గాయకునికి పంపెను. గనుక ఇతడు యెరూషలేము దేవాలయముతో పొత్తు కలిగియుండెను. హబక్కూకునకు విశ్వాస ప్రవక్తయని పేరు! హబక్కూకు అనగా 'హత్తుకొనువాడు' అని అర్థము! ఇందలి మూలపదము 'ఎందుకు ?'.

ఎంతకాలము దుర్మార్గత సహింపబడును? ఎందుచేత దుష్టులు అభివృద్ధి నొందవలెను? ఇశ్రాయేలీయులు చెడ్డవారే! కాని మరి అంతకంటె చెడ్డవారు వీరిని ఎందుకు జయించాలి? దుర్మార్గులు నీతిమంతులను నాశనము చేయుటకు దేవుడు ఎందుకు అనుమతించాలి? అనే ప్రశ్నలతో హబక్కూకు సతమతమగుచుండెను. ఈ కలవరముతో ప్రవక్త గోపురమెక్కి ప్రార్థనలో కనిపెట్టెను.

"దేవుడు తన పరిశుద్ధాలయములో ఉన్నాడు. యూదులదేమి, కల్దీయులదేమి అందరి పాపమునకు ఆయనే తీర్పు తీర్చును. అయితే దేవునియందు విశ్వాసముంచిన వాడు తన చుట్టుప్రక్కల నాశన పరిస్థితులు ఎన్నో ఉన్నను తన రక్షణ కర్తయైన దేవునియందు సంతోషించుచుండును" (3:18) అనే జవాబును పొంది, హబక్కూకు కీర్తన పాడెను. మొదటి అధ్యాయము 'కనిపెట్టి చూడుము', రెండవ అధ్యాయము 'నిలబడి చూడుము', మూడవ అధ్యాయము 'మోకరించి చూడుము' అనే విషయములను నేర్పించుచున్నవి.

హబక్కూకు సంఘ సంస్కరణకు పితామహుడు! "నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును" అని పౌలు హబక్కూకు నుండి నేర్చుకొనగా, పౌలు నుండి మార్టిన్ లూథర్ నేర్చుకొనెను. కాగా హబక్కూకును 'సంస్కరణకు తాత' అని చమత్కరింతురు.

రక్షణ అను మాట ఈ గ్రంథములో మూడుసార్లు కనిపిస్తుంది (3:13,18). దీనిలో నుండే 'యేసు' అను మాట వచ్చినది (మత్తయి 1:21). యేసుప్రభువు మరల వచ్చినప్పుడు దేవుని మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో భూమి నిండును (2:14). --ఎడిటర్



# విశ్వాస ప్రార్థన

"అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడగవలెను", యాకోబు 1:6

మరియు మీరు ప్రార్థన చేయునపుడు వేటిని అడుగుదురో అవి దొరికినవని నమ్మిన యెడల మీరు వాటినన్నిటిని పొందుదురని వారితో చెప్పెను" (మత్తయి 21:22). అనేకులు ఎంతెంతో ప్రార్థన చేయుదురు, ఎన్నెన్నో విషయముల కొరకు అడుగుదురు. కాని దేవుడు వాటిని వారికిచ్చునని హృదయాంతరంగంలో విశ్వసించరు. కాబట్టి వారేమియు పొందలేకపోవుచున్నారు.


"ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను" (యాకోబు 1:5,6) అని వాక్యము చెప్పుచున్నది. దేవుని మాటలను నమ్మకపోవుటే అవిశ్వాసము. విశ్వసించకుండా చేయు ప్రార్థన ఎంతైనను సైతాను చేయనిచ్చును. ఎందుకనగా అవిశ్వాసముతో, అస్థిర మనస్సుతో ఎంత ప్రార్థించినను నీవు దేవుని యొద్ద నుండి ఏమియు పొందలేవు.

కావున నీ ప్రార్థనను దేవుడంగీకరించుచున్నాడని విశ్వసించవలెను. నాలుగు దినముల క్రితము చనిపోయిన లాజరు సమాధిలో ఉన్నప్పుడు, "యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించు చున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును" (యోహాను 11:41,42) అని ప్రార్థించి, లాజరును బయటికి రమ్మని పిలిచెను. అది విశ్వాసపు ప్రార్థన!

అయిదు రొట్టెలు, రెండు చేపలు ఆయన చేతికి ఇవ్వబడినపుడు ఆ అయిదు వేల మందికి సరిపోవునట్లు తండ్రి ఆశీర్వదించును అని విశ్వసించి ఆకాశము వైపు కన్నులెత్తి, దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించి పంచిపెట్టుటకు యిచ్చెను (మార్కు 6:41). అది విశ్వాసపు ప్రార్థన!

సైతాను చెప్పు అవిశ్వాసపు మాటలను నమ్మక, విశ్వాసముతో ప్రార్థించుము. దేవుడు అసాధారణ కార్యములు చేయువాడని, నీ ప్రార్థనలకు జవాబులు యిచ్చునని నమ్ముము ప్రార్థించుము!

- Dr. జయపాల్



# జాగ్రత్త సుమీ!

''కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా - ఈ మనుష్యుల జోలికి పోక వారిని విడిచిపెట్టుడి. ఈ ఆలోచనయైనను ఈ కార్యమైనను మనుష్యుల వలన కలిగిన దాయెనా అది వ్యర్థమగును. దేవుని వలన కలిగినదాయెనా మీరు వారిని వ్యర్థపరచ లేరు; మీరొకవేళ దేవునితో పోరాడువారవుదురు సుమీ'' (అపొ. కార్య. 5:38,39).

ఈ దినములలో దేవుని సేవ విస్తృతంగా జరుగుచున్నట్టు కనబడుచున్నది కాని; ఇందులో 'దేవుని చిత్తములో జరుగు సేవ ఏది?', 'మనుష్యుల ఆలోచనలతో జరుగు సేవ ఏది?' అన్నది తెలియబడటం లేదు. ఎందుకంటే సాతాను గొప్ప Imitator (అనుకరించువాడు); దేవునిలా ఉండాలని ఆశపడేవాడు (యెషయా 14:12-14); వెలుగు దూత వేషములో కనబడేవాడు (II కొరింథీ 11:14)

యేసు నామాన్నే ఉపయోగించుకొనుటకు ఆశపడేవాడు (మత్తయి 24:4,5,24). కాబట్టి ఈనాటి క్రైస్తవ పరిచర్య ఏది నిజమైనది? ఏది బోలీ? అని గుర్తించలేనంతగా జరుగుతున్నది. ఈనాడనేకమంది సేవకులు ఆర్భాటాలతోనో, డబ్బుతోనో, అద్భుతాలు అంటూ ఏదేదో చేయుట ద్వారానో పరిచర్య చేయుటకు ఆశపడుతున్నారు గాని (1 థెస్స 2:5); ఆత్మలను సంపాదించాలనే ఆశతో, సంపాదించిన ఆత్మలను పరిపూర్ణులుగా చేసి దేవుని ముందు నిలబెట్టాలనే అభిలాషతో పరిచర్య చేయుచున్నట్లు కనబడుట లేదు (కొలొస్స 1:28).

ఇంచుమించు 53 సంవత్సరముల క్రితము ప్రభువు పిలుపుకు లోబడి, నేటి వరకు దేవుని చిత్తములో ఈ పరిచర్యను కొనసాగించుటకు ప్రభువు నాకు సహాయము చేయుచున్నాడు. ఎవరితోనూ పోటీపడకుండా, ఎవరినీ అనుకరించకుండా, ఎవరి మీద ఆధారపడకుండా ప్రభువు చిత్తములో ఆయన అప్పగించిన పరిచర్యను కొనసాగించుటకు ప్రయాసపడుచున్నాను.

అనేక విశ్వాస పోరాటములలో ప్రభువే జయమిస్తూ, ఆదరిస్తూ అంచెలంచెలుగా ఈ పరిచర్యలను దీవించగాఇప్పటికి ఈ రీతిగా ప్రభువును మహిమపరచగలుగుచున్నము! అంతేగాని, మీలో కొందరు అనుకొంటున్నట్టు విస్తారమైన ధనమున్నందునో, ఎవరో ధనమిస్తున్నందునో కాదు! ఇంత ఖర్చెందుకు? ఇంత ఆర్భాటమెందుకు? అనుకుంటున్నారే గాని ఎంతో మంది రక్షించబడుతున్నారు అని గుర్తించుట లేదు.

సోషల్ మీడియా ఉంది కదా టీవి ఎందుకు అనుకొంటున్నారు,ఇంకా మన భారతదేశములో 50% మందికి స్మార్ట్ ఫోన్ వాడక తెలియదు  కనీసం  ఏదో ఒక ఛానల్ ద్వారానైనా ప్రతి ఒక్కరూ దేవుని వాక్యము వినాలనే భారముతో

ఎన్నో వ్యయ ప్రయాసములకోర్చి ఈ కార్యక్రమాలను సిద్ధపరుస్తున్నామని గ్రహించుట లేదు. పల్లెలలో సేవ చేయటం లేదే అంటున్నారు గాని, 'కల్వరి దర్శనం' కార్యక్రమాల ద్వారా ఎక్కువగా మేలు పొందుతున్నవారు పల్లెలలో ఉన్నవారేనని గ్రహించుట లేదు!

దేవుడు వెళ్ళమన్న చోటికి వెళ్ళటం, చెప్పమన్న సందేశం చెప్పటం, చేయమన్న పని చేయటమే నిజమైన ప్రవక్త పని! (యెహెజ్కేలు 3:10,11). అట్టి ఆజ్ఞకు లోబడుతూ, విశ్వాసముతో టి.వి. కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నప్పుడు మరియు సభలను ఏర్పాటు చేస్తున్నప్పుడు దేవుడు తన ఆత్మ కార్యాలను జరిగిస్తున్నాడు! ప్రతి బిల్లు కట్టుటకు సహాయము చేస్తున్నాడు! దేవుని చిత్తములో చేసిన సేవే నిలుస్తుందని, అట్టి సేవకే ప్రతిఫలముంటుందని గ్రహించి (1కొరింథీ 15:58) ఈ పరిచర్యలో కొనసాగుతున్నాము!

అపొ.కార్య.5:36-42 వరకు చదివితే అక్కడ థూదా అనే ఒక వ్యక్తి, యూదా అనే మరొక వ్యక్తి తామేదో గొప్పవారమని చెప్పుకొని మనుష్యులను ప్రోగుపరచిరి గాని, వారు త్వరలోనే చెదరిపోయిరని;అలాగేమనుష్యుల ఆలోచనలతో,ఉద్రేకములతో చేసిన పరిచర్యలు చెదరిపోవునని,వ్యర్థమైపోవునని;అయితే దేవుని చిత్తములో జరిగినది నిరంతరము నిలుచునని చూస్తున్నాము!

గనుక మనము ఎవరినీ తీర్పుతీర్చక, విమర్శించక, కనిపెట్టిచూద్దాం! అంతేకాదు, మనల్ని మనం పరీక్షించుకొని డబ్బు కొరకో, గొప్ప కొరకో, మానవ రీతిగానో కాక; దేవుడిచ్చు మెప్పు కొరకు, అగ్ని పరీక్షకు నిలిచియుండే పరిచర్యను జరిగిద్దాం (1కొరింథీ 3:10-15). దేవుని నామమునకు సిగ్గుతెచ్చే రీతిగా జరుగుతున్న పరిచర్యల కొరకు, సేవకుల కొరకు ప్రార్థిద్దాం (ఫిలిప్పీ 3:18,19). అంతేకాక, 'ఇతరులకు బోధించి నేను భ్రష్టుడనైపోకుండునట్లు నన్ను నేను నలుగగొట్టుకొను చున్నాను' (1 కొరింథీ 9:27) అన్న పౌలువలె మనల్ని మనం సరిచేసుకొందాం!

\- Dr. జయపాల్




ఈ పత్రిక ఉచితముకాదు,కనీసవార్షికవిరాళము రూ:250పంపిక్రమముగాపొందుకోగలరు
చిరునామా : జయపాల్ ఫౌండేషన్స్ , 29, న్యూ కాలనీ రోడ్ ,వెలచేరీ ,చెన్నై -600042

Pray

# Chennai Street Ministry

Praise

*Revive Us Again, O God! I Know You Will! Give Us A Fresh Start!*

Psalms 85:6












# అవసరమైనది ఒక్కటే !

"అందుకు ప్రభువు-మార్తా, మార్తా నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే" (లూకా 10:41)

ఈ లోకములో మనకు అనేకమైన పనులున్నవి! మన ఇంటి పనులు చేసుకొన వలెను, ఉద్యోగములు చేసుకొనవలెను. కాని అవసరమైనది ఒక్కటే అని ప్రభువు చెప్పుచున్నాడు. మరియ దానిని ఎన్నుకొనెను. అది క్రీస్తు పాదముల యొద్ద కూర్చుండి ఆయన మాటలు వినుట, ఆయనతో మాట్లాడుట! ఇది ఒక క్రైస్తవునికి ఎంతో అవసరము!

మనలో అనేకమందిమి ఇతరులతో కూర్చుండి వ్యర్థమైన మాటలు మాటలాడె దము! కొందరు లోతు వలె గవునుల యొద్ద కూర్చుండి, ఊరి విషయములను మాట్లాడుచుందురు. కాని దేవుని యొద్ద కూర్చుండి ఆయన మాటలు వినుటకు మాత్రం మాకు పనులున్నవందురు. దావీదు గొప్ప రాజైయుండి అనేకమైన పనులు, బాధ్యతలు ఉండియు కూడా యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకు చున్నాను; యెహోవా ప్రసన్నతను చూచుటకును, ఆయన ఆలయములో ధ్యానించు టకును, నా జీవిత కాలమంతయు యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను అనెను (కీర్తన 27:4).

యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతయో ఆశపడుచున్నది. జీవము గల దేవుని దర్శించుటకు నా హృదయము, నా శరీరము ఆనందముతో కేకలు వేయుచున్నది (కీర్తన 84:2). దుప్పి నీటివాగుల కొరకు ఆశ పడునట్లు; దేవా, నా ప్రాణము నీ కొరకు ఆశపడుచున్నది. నా ప్రాణము దేవుని కొరకు తృష్ణగొనుచున్నది. నేను దేవుని సన్నిధికి ఎప్పుడు వచ్చెదను (కీర్తన 42:1,2) అని భక్తుడు ఆశిస్తున్నాడు.దేవుని సన్నిధి కొరకు, ఆయన మాటల కొరకు ఇటువంటి తృష్ణ కలిగియున్నావా? లేకపోతే, నీవు దేవుని కొరకు ఎన్ని పనులు చేసినను వ్యర్థమే!

యేసు ప్రభువు నొద్దకు వచ్చిన ధనవంతుడైన యౌవనస్థుడు ధర్మశాస్త్రమంతటిని బాల్యము నుండి అనుసరించుచుంటిని అని చెప్పెను. కాని ప్రభువు అతనితో నీకు ఒకటి కొదువగా ఉన్నది అని చెప్పెను. అతనికున్న విస్తారమైన ఆస్తి వలన దేవుని సన్నిధిలో కనిపెట్టుటకు, ప్రార్థించుటకు సమయము దొరకకపోయెను. కావున ప్రభువు నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, నీవు వచ్చి నన్ను వెంబడించుమనెను(మార్కు10:17-22)

నీ ఉద్యోగము, నీ పనులు దేవుని వాక్యము వినుటకును, ప్రార్థన చేయుట కును సమయము లేకుండా చేయుచున్నచో ఎంత విచారము! అవసరమైనది ఒక్కటే! అది యేసు పాదముల యొద్ద కూర్చొని, ఆయన మాటలు వినుట; ఆయనతో మాట్లాడుట! మొదటి స్థానము ఆయనకిమ్ము, తరువాత నీ పనులు చేసుకొనుము. అప్పుడు నీవు ఆశీర్వాదము పొందెదవు!

--Dr. జయపాల్

# అబ్షాలోము

"ఇశ్రాయేలీయులందరిలో అబ్షాలోమంత సౌందర్యము గలవాడు ఒకడును లేడు; అరికాలు మొదలుకొని తలవరకు ఏ లోపమును అతనియందు లేకపోయెను". (II సమూ 14:25)

అబ్షాలోము అనగా 'సమాధానపరచువాడు' అని అర్థము! కాని ఇతడు తన పేరుకు తగినట్లు జీవించలేదు. అబ్షాలోము దావీదు యొక్క మూడవ కుమారుడు. ఇతడు బహు సుందరుడు. ఇశ్రాయేలీయులందరిలో అబ్షాలోమంతటి సుందరుడు లేడని బైబిలులో వ్రాయబడియున్నది. ఇతడు పొడవైన వెండ్రుకలు గలవాడు (II సమూయేలు 14:26).

అబ్షాలోము తన సౌందర్యమును, బలమును చూచుకొని గర్వించెనే గాని; తనను సృష్టించిన దేవుని స్తుతించలేదు."అందము మోసకరము,సౌందర్యము వ్యర్థము" (సామెతలు 31:30) అని బైబిలు బోధిస్తున్నది. బలము, జ్ఞానము, సౌందర్యము దేవుని వరములే గాని, మన సామర్థ్యము కాదు! అయినను మనుష్యులు దేవుడిచ్చిన అందమును, బలమును దుర్వినియోగపరచుకొంటూ దేవునిని మరచు చున్నారు.

అబ్షాలోము కూడా ఆ విధంగానే తన అందమును, మాట నేర్పరితనమును ఆస్కారము చేసుకొని రాజు దగ్గరకు వెళ్ళుచున్న జనులను తన తట్టు త్రిప్పుకొనెను (II సమూయేలు 15:56). తండ్రికి తగిన తనయుడుగా యుండవలసిన అబ్షాలోము జనులను తన వైపు త్రిప్పుకొని తండ్రిపై తిరుగబడుట ఎంత ఘోరము? దేవుడిచ్చిన అందమును, బలమును, జ్ఞానమును దేవుని కొరకు వాడుటకు బదులు స్వలాభము కొరకు వాడటం కీడుకే కారణం!

అబ్షాలోము బహిరంగముగా సుందరుడై యున్నప్పటికి అతని హృదయము బహు అసహ్యకరమైనదిగా యుండుట గమనిస్తున్నాము! తామారుకు జరిగిన అవమానమును బట్టి అబ్షాలోము అమ్నోనుపై పగబెట్టుకొనెను. హృదయములో ఎంతో కోపము, పగ యున్నప్పటికిని; పైకి మామూలుగానే యుండి తన అన్నయైన అమ్నోనుతో మంచి చెడ్డలేమియు మాట్లాడక ఊరకుండెను (II సమూయేలు 13:22). హృదయములో ఇతరులపై కోపమును పెట్టుకొని, పైకి సమాధానముగా యున్నట్లు ప్రవర్తించడాన్నే 'వేషధారణ' అంటారు.అటువంటి హృదయాలు దేవునికి బహు అసహ్యకరమైనవి. మీ కోపము సూర్యుడస్తమించు వరకు ఉండనియ్యకుడి అని బైబిలు చెప్పుచున్నది (ఎఫెసీ 4:26). అబ్షాలోము ఏటేట తన జుత్తు కత్తిరించుకొని, తన శరీరమును చక్కబెట్టు కొన్నాడే గాని; తన హృదయములో నున్న కోపమును,


ద్వేషమును తీసివేసుకొనలేకపోయాడు. ఆలాగు రెండు సంవత్సరములు అమ్నోనుపై పగను పెట్టుకొని అవకాశము దొరికినప్పుడు అతనిని హతము చేయించెను. తామారుకు జరిగిన అన్యాయమునకు, అవమానమునకు ప్రతిఫలముగా అమ్నోనును చంపించెను.

"ప్రియులారా, మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి పగ తీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడు. కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొని యుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుట వలన అతని తల మీద నిప్పులు కుప్పగా పోయుదువు. కీడు వలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము" (రోమా 12:19-21) అని బైబిలు చెప్పుచున్నది.
కాని, ఇక్కడ అమ్నోను చేసిన దోషము కొరకు పగ తీర్చుకొనుట ద్వారా అబ్షాలోము నరహంతకుడాయెను. తన అన్న వ్యభిచారము చేసెనని చంపించెను గాని, అబ్షాలోము తన అందమును ఆస్కారము చేసుకొని బహిరంగముగా వరస వాయలు తప్పి వ్యభిచారము జరిగించెను (II సమూయేలు 16:22).

ఎదుటివానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా? దొంగిలించవద్దని ప్రకటించు నీవు దొంగిలెదవా? వ్యభిచరింపవద్దని చెప్పు నీవు వ్యభిచరించెదవా? (రోమా 2:21-22). ఈ అబ్షాలోము వేషధారి, నరహంతకుడు మాత్రమే గాక; ఘోరమైన వ్యభిచారి యాయెను.దేవుడు నీకిచ్చిన బలము, జ్ఞానము, సౌందర్యము దేని కొరకు వాడుచున్నావు? నీ దేహము దేవుని ఆలయమై యున్నదనియు; నీవు నీ సొత్తు కాదు, విలువపెట్టి కొనబడినవాడవనియు గుర్తించుచున్నావా?
అబ్షాలోము భక్తుడైన దావీదు కుమారునిగా జన్మించినప్పటికిని; దేవునిచే దీవించబడి, సౌందర్యవంతుడుగా అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు ఏ లోపము లేనివాడిగా సృష్టింపబడినప్పటికిని; తన జీవిత గమ్యం యెరుగక, తన ఇష్టాను సారముగా జీవించి ప్రవర్తించినందున తన బ్రతుకును నాశనం చేసుకొనెను

కాబట్టి యౌవనుడా! తిరుగబడక, దేవునికి లోబడుము! నీ జీవితమును ఆయన సిలువ యొద్ద ఉంచుము! "భ్రష్టులైన బిడ్డలారా, తిరిగి రండి; మీ అవిశ్వాసమును నేను బాగుచేసెదను" (యిర్మీయా 3:22) అని ప్రభువు పిలుచు చున్నాడు. ఇప్పుడే నిన్ను నీవు ఆయనకు సమర్పించుకొనుము!
నీ అందము, బలము, జ్ఞానము దేవుని వలన కలిగినవని గ్రహించి; దేవునికి సజీవయాగముగా నిన్ను నీవు సమర్పించుకొనుము! నీవు నీ సొత్తు కాదు, విలువపెట్టి కొనబడినవాడవని గుర్తించి నీ దేహముతో దేవుని మహిమ పరచుము! అప్పుడు నీవు దీవించబడుదువు

-DR.JAYAPAUL

ఈ రీతిగా బైబిల్ ఉన్న 30 మంది యవ్వనస్తుల జీవిత చరిత్రను మీరు చదవగోరినట్లైతే కనీస విరాళము రూ :130 పంపి పొందుకోగలరు

కల్వరి ప్రేమధార పత్రిక వార్షిక విరాళము రూ :250/-
Google Pay & Phone Pay: 9500001111



# ఇదే చివరి హెచ్చరికేమో! జాగ్రత్త

"యెహోవా ఉత్తముడును యథార్థవంతుడునై యున్నాడు. కావున తన మార్గమును గూర్చి ఆయన పాపులకు ఉపదేశించును. న్యాయవిధులను బట్టి ఆయన దీనులను నడిపించును. తన మార్గము దీనులకు నేర్పును". (కీర్తన 25:8,9)

ఆయన నిబంధనలు, ఆయన నియమించిన శాసనములు గైకొనువారి విషయములో ఆయన త్రోవలన్నియు కృపాసత్యములై యున్నవి. వారి ప్రాణము నెమ్మదిగా ఉండును. ఆయన వారి హృదయ వాంఛలను తీర్చును. వారి నడతలను స్థిరపరచును. దేవుని ఆశ్రయించువారిని సిగ్గుపడనియ్యడు. మనుష్యుల యెదుట యేసుప్రభువుని ఆశ్రయిస్తే, ఆయన వారి కొరకు దాచియుంచిన మేలు ఎంతో గొప్పది సుమా! కరువులో వారిని సజీవులుగా కాపాడుతాడు. వేటకాని ఉరిలో నుండి, నాశనకరమైన తెగులు నుండి, చీకటిలో కలిగే భయాలన్నింటి నుండి తప్పించి కాపాడుతాడు.

నీవు నీ సమాజంలో, కుటుంబస్థుల ముందు, నీ బంధు మిత్రులందు ప్రభువు నందు నిన్ను నీవు తగ్గించుకొని నడిస్తే, ప్రభువు నిన్ను ఎంతగానో హెచ్చిస్తాడు! ఆయన తలంపులు ఎంతో ఎత్తైనవి! నీకు కలిగే స్థితిగతులలో, పరిస్థితులలో ప్రభువును ఆశ్రయించు! వాక్యానుసారముగా నడిస్తే చెప్పశక్యము కాని తృప్తిని, ఆనందాన్ని, ఆశీర్వాదములను పొందుకోగలవు! వక్రజనుల మధ్య జ్యోతిలా ప్రకాశించగలవు!

ఎంతమంది ఈ లోకంలో గర్వంతో, పాపములతో, శాపములతో; శరీరాశ, నేత్రాశ, జీవపుడంబములతో, నాశనకరమైన రోగాలతో నశించిపోతున్నారు. వారి జీవితమందు స్వనీతితో జీవిస్తూ, హెచ్చించుకొంటూ సుఖభోగాల కోసం వారి జీవితాన్ని దేవుని భయం లేకుండా ఇష్టానుసారంగా జీవిస్తున్నారు! ఎంత భయంకరం? దేవుని చేతిలో పడుట బహు భయంకరం! ఆయన తీర్పు, ఉగ్రత, నరకం తప్పించుకోలేవు! మనుష్యులతో ఆటలాడగలవు గాని, జీవము కలిగిన దేవునితో ఆటలాడలేవు.

శపించబడిన ఈ లోకానికి యేసుప్రభువు వచ్చి, రక్షణను సిద్ధపరచి, మరణాన్ని జయించి, నరక శక్తులను ఓడించి, నిత్యజీవాన్ని నీకిస్తే; నీ ఇష్టాలలో జీవితాన్ని చాలించుకొంటున్నావు! ఎన్ని తరుణాలు యిచ్చి, మరణం తప్పించి, నీకెన్నో అవకాశాలు యిస్తే; ఆయన ప్రేమను తృణీకరిస్తున్నావు! లోబడనొల్లని వారి వైపు దినమెల్ల చేతులు చాపుచున్నాడు. ఇంతగా నిన్ను ఆయన కృప వెంటాడినా దానిని నీవు త్రోసివేస్తే ఇక నీ జీవితం అయ్యో! అగ్ని గంధకములతో మండు గుండమే

నీ అంతం! నీ ముందు జీవం, మరణం; ఆశీర్వాదం, శాపం ఉన్నాయి. ఏది కావాలో నీవే నిర్ణయించుకో! ఇప్పటికైనా దేవుడు నీకిచ్చిన కాలగతులను ప్రభువు వశానికి రానియ్యి!

"నీకు కలిగిన అపవిత్రత నీ కామాతురతయే; నిన్ను శుభ్రపరచుటకు నేను పూనుకొనినను నీవు శుభ్రపడకపోతివి, నా క్రోధమును నీ మీద తీర్చుకొనువరకు నీవు శుభ్రపడకయుందువు. యెహోవానైన నేను మాట యిచ్చియున్నాను, అది జరుగును, నేనే నెరవేర్చెదను, నేను వెనుకతీయను, కనికరింపను, సంతాపపడను, నీ ప్రవర్తనను బట్టియు నీ క్రియలను బట్టియు నీకు శిక్ష విధింప బడును, ఇదే యెహోవా వాక్కు (యెహెజ్కేలు 24:13,14).

గనుక భయపడు, తగ్గించుకో, మరణము వరకు నమ్మకంగా ఉండి ఆయనిచ్చు జీవకిరీటం పొందుకో! రక్షకుడుగా వచ్చిన యేసయ్య న్యాయాధిపతిగా తీర్పు తీర్చుటకు రానైయున్నాడు. జాగ్రత్త సుమా! ఎన్నిసార్లు గద్దించినా లోబడనొల్లనివాడు మరి తిరుగు లేకుండా హఠాత్తుగా నాశనమగును. ఇదే చివరి హెచ్చరిక, సరిచేసుకో! -శ్రీమతి. సులోచనపాల్









మనము అంత్య దినములలో ఉన్నాము! ప్రభువు చెప్పిన రాకడ గురుతులన్నీ నెరవేరుచున్నవి గదా! యుద్ధములను గురించిన సమాచారములు వింటున్నాము! జనము మీదికి జనము,రాజ్యము మీదికి రాజ్యము లేవటం చూస్తున్నాము! కరువులు, భూకంపములు,ప్రకృతి వైపరీత్యములు అధికమౌచున్నవి గదా! జనులు మిమ్మును శ్రమల పాలుచేసి చంపెదరు అనునది నెరవేరుచున్నది.

అబద్ద ప్రవక్తలు అనేకులను మోసపరచుదురు అన్నది తేటతెల్లమౌతున్నది. అక్రమము విస్తరించటం, ప్రేమ చల్లారటం చూస్తూనే ఉన్నాము! సువార్త లోకమందంతట ప్రకటించబడును, అటు తరువాత అంతము వచ్చును అన్న మాటకు కూడా ఈనాడు మీడియా ద్వారా, టెలివిజన్ ద్వారా, ఇంటర్నెట్ ద్వారా అందరి ఇళ్ళల్లో, మరియు చేతులలో ఉన్న సెల్ఫోన్లలో సువార్త అందరికీ అందుబాటులోనే ఉన్నట్లు కనబడుతుంది కదా! వినినను, వినకపోయినను; నమ్మినను, నమ్మకపోయినను సువార్త ప్రకటించ బడుతూనే ఉంది!

అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును. "మనుష్యులు... పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారుగా యుందురు" (II తిమోతి 3:1-5) అన్న విషయం ఈనాటి లోకంలో చూస్తున్నాము గదా! అంత్య దినముల యందు మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను అన్న యోవేలు గ్రంథంలో ఉన్న ప్రవచనము (2:28-32), అపొస్తలుల కాలంలో నెరవేరడం చూసాము! ఇప్పుడు ఈ అంత్య దినములలో పరిపూర్ణమవ్వడం గమనిస్తున్నాము! గనుక ఇట్టి అపాయకరమైన దినములలో కూడా పరిశుద్ధాత్మ కార్యములు చూచుచున్నాము! విశ్వాసులెవరో, అవిశ్వాసులెవరో తేటతెల్లమౌచున్నది.

నేను భూమి మీద అగ్నివేయ వచ్చితిని అన్న ప్రభువు మాట పరిశుద్ధాత్మ క్రియను తెలియజేయుచున్నది. పరిశుద్ధాత్ముడు కుమ్మరించబడినప్పుడు లోబడిన వారు పరిశుద్ధపరచబడుదురు, తిరుగబడినవారు కలినపరచబడుదురు. నిజ విశ్వాసులు ఎవరో, వేషధారులెవరో తెలిపోతుంది. నులివెచ్చని స్థితిలో ఉన్నవారు ఉమ్మివేయబడుదురు, అగ్ని పరీక్షకు నిలబడినవారు ప్రభువు మెప్పును పొందుదురు. కాబట్టి ప్రియ పాఠకా! పరిశుదాత్ముడు నిన్నుపాపమునుగూర్చియు,నీతినిగూర్చియు,తీర్పునుగూర్చియుఒప్పింపజేయుచున్నప్పుడు నీవు పశ్చాత్తాపపడి, నీ హృదయమును సరిచేసుకొనుము. లేనియెడల గొర్రెపిల్ల ఉగ్రత దినమున తప్పించుకొనలేము! సమయం సంకుచితంగా ఉందని అపవాది ఎవరిని మ్రింగుదునా అని గర్జించు సింహము వలె తిరుగుచున్నాడు (ప్రకటన 12:12; I పేతురు 5:8).

అయితే ప్రభువు ఏ ఒక్కడు నశించకూడదని, అందరు అంతట మారుమనస్సు పొందవలెనని పరిశుద్ధాత్మను మనపై కుమ్మరించుచున్నాడు. ఇదే అనుకూలమైన సమయం, ఇదే రక్షణ దినమని దేవుని వాక్యము హెచ్చరిస్తున్నది. గనుక ఇప్పుడే మనల్ని మనం ప్రభువుకు అప్పగించుకొందాం! పరిశుద్ధాత్ముని ప్రేరేపణలకు లోబడదాం! ప్రభువు రాకడ కొరకు సిద్ధపడదాం.

- Dr. జయపాల్

# మెమొరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్

## (32 GB)




★ సందేశాలు సంగీతాలు -యెరూషలేము (60 గంటలు)

★ మీకు తెలుసా -మన్నా మనకు (60 గంటలు)

★ కల్వరి సునాద గీతములు (60 గంటలు)

మీకోసం ప్రత్యేకించి దేవుని సందేశాలు, పాటలు, మీ సెల్ ఫోన్ లో గంటలు తరబడి వినుటకు వీలుగా ఈ మెమొరీ కార్డ్స్ మరియు పెన్ డ్రైవ్స్ సిద్ధపరచడం జరిగింది; త్వరపడండి

**SPECIAL OFFER**

ఒక్కొక్క దాని వెల రూ :1000/-

తగ్గింపు ధరలో రూ :700/-

వివరముల కొరకు ; 8939393939 (10 AM -10 PM )

మా చిరునామా :

**JAYAPAUL FOUNDATIONS**
**29,NEW COLONY ROAD**
**VELACHERY ,CHENNAI -600042**

## కనుక్కోండి చూద్దాం

1.తన ముఖమునకు రంగు పూసుకొనినది ఎవరు ?
2.ఆకాశములు దేనిని వివరించుచున్నవి?
3.దాని విశేషబలము చేత మనుష్యులను తప్పించజాలదు. అది ఏది?
4.తాను పెట్టని గ్రుడ్లను పొదుగునది ఏది?
5.ఇశ్రాయేలీయులు అరణ్య మార్గములో తిన్న పక్షుల పేరేమి?

జవాబులు: 1.యెజెబెలు (II రాజులు 9:30). 2.దేవుని మహిమను (కీర్తన 19:1)
3.గుఱ్ఱము (కీర్తన 33:17). 4.కౌజు పిట్ట(యిర్మీయా 17:11)
5. పూరేళ్లు (నిర్గమకాండం 16:13)

# కల్వరి ప్రచురణలు

| | | |
|---|---|---|
| 01 | బైబిల్లోని 66 పుస్తకాలలో | 100.00 |
| 02. | బైబిల్లోని పదాలకు అర్థాలు | 100.00 |
| 03. | కల్వరి సిరులు | 100.00 |
| 04. | ఫలించుటకు సహకారి | 100.00 |
| 05. | మీకు తెలుసా | 100.00 |
| 06. | గొప్ప పలుకులు | 100.00 |
| 07. | జ్ఞానవంతురాలు -మూడురాలు | 100.00 |
| 08. | కొనియాడబడిన స్త్రీలు | 100.00 |
| 09. | యవ్వనుడా నీ గమ్యమేది | 100.00 |
| 10. | రాజుల చరిత్ర | 100.00 |
| 11. | కరుణ కథలు | 100.00 |
| 12. | సువార్త కథలు | 100.00 |
| 13. | అగ్ని సందేశాలు | 100.00 |
| 14. | దేవుని వాక్య ధ్యానాలు | 100.00 |
| 15. | ప్రసంగ సాగరం | 100.00 |
| 16. | ఉజ్జీవ ప్రసంగాలు | 100.00 |
| 17. | ప్రసంగ జ్వాలలు | 100.00 |
| 18. | ప్రకటన సందేశాలు | 100.00 |
| 19. | కల్వరి యోధులు | 100.00 |
| 20. | సిలువ సాక్షులు | 80.00 |
| 21. | దేవుని జతపనివారము | 50.00 |
| 22. | హృదయ రహస్యాలు | 80.00 |
| 23. | ప్రభువా!నీ అడుగుజాడలలో | 50.00 |
| 24. | నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే | 100.00 |
| 25. | సిలువ మూర్తి శిష్యులు | 40.00 |
| 26. | ఆత్మఫలమేమనగా | 40.00 |
| 27. | క్రీస్తు ప్రేమ కథలు | 40.00 |
| 28. | ప్రభువా ప్రార్థన నేర్పుము | 45.00 |
| 29. | ప్రియుడా ప్రార్థించు | 45.00 |
| 30. | ఉపవాస ప్రార్థన శక్తి రహస్యం | 45.00 |
| 31. | హృదయ పరిశోధన | 40.00 |
| 32. | ఏది నీ మార్గం | 40.00 |
| 33. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు | 40.00 |
| 34. | యేసులో సురక్షత | 30.00 |
| 35. | నేను ఉన్నవాడను | 40.00 |
| 36. | గుంట నక్కలు పట్టుకొనుడి | 45.00 |
| 37. | సిలువ ప్రేమ | 40.00 |
| 38. | అంత్యదినాలలో | 40.00 |
| 39. | హృదయ పరీక్ష | 30.00 |
| 40. | నిజ క్రైస్తవులు | 40.00 |
| 41. | చిన్నవి నాలుగు కలవు | 40.00 |
| 42. | పండగలు అప్పుడు ఇప్పుడు | 30.00 |
| 43. | సమస్యల్లో ఉన్నారా? | 40.00 |
| 44. | ప్రభువా నీ చిత్తములో | 30.00 |
| 45. | ప్రభువా ఆత్మల భారమిమ్ము | 30.00 |
| 46. | ప్రభువా పరిశోధించు | 30.00 |
| 47. | ప్రభువా కనికరించు | 30.00 |
| 48. | ప్రభువా నన్ను వాడుకొనుము | 30.00 |
| 49. | ప్రభువా విరిగిన హృదయమిమ్ము | 30.00 |
| 50. | విత్తువాని ఉపమానము | 30.00 |
| 51. | కృపగల ఉపదేశములు | 100.00 |

ఈ పుస్తకములన్నింటిని మీరు చదవగోరినట్లైతే కనీస విరాళము రూ.3300/-(పోస్టేజ్ కలిపి) పంపి పొందగలరు

**ఇప్పుడు మీ రుసుమును G-PAY /PHONEPAY ద్వారా పంపించవచ్చును**

SCAN HERE

**9100 100 888** **95 0000 1111**

**WORSHIP THE LORD IN THE BEAUTY OF HOLINESS**

# CALVARY CHURCH CHENNAI

* కల్వరి చర్చ్ చెన్నై లో ప్రతి ఆదివారం జరిగే ఆరాధనలలో పాల్గొని దైవాశీర్వాదాలు పొందండి !
* ఇతర ప్రాంతముల నుండీ వచ్చే వారు దయచేసి చివరి సర్వీస్ (1 PM -3 PM ) కు రావాల్సినదిగా మనవి!
* మీ కొరకు ప్రార్ధనలు చేయుటకు దైవజనులు Dr.N. జయపాల్ గారు అందుబాటులో ఉంటారు
* ముందుగానే ఫోన్ చేసి ,అడ్రస్ ,వివరాలు తెలుసుకొని రండి !

For More Details: 044-22434787 950000 1111

**SCAN QR FOR CHURCH LOCATION**

పూర్తి చిరునామా కొరకు స్కాన్ చేయగలరు.






**CMBT**
**BUS NO'S :**
**M70, 570, 570S**
**BABY NAGAR** (VELACHERY)

**To Sow your Offerings:**

Google Pay PhonePe

**95 0000 1111**

Visit Our Website: **WWW.JAYAPAUL.ORG**

**CALVARY CHURCH CHENNAI**

29, New Colony Road,Velachery, Chennai-600042

# Aug-Sept Ministry












*Pray & Participate*



# DUBAI Get-together

**18** OCTOBER 2024

**5PM**

**VENUE:**

**Pakistan Association Dubai,**
Street 11b, Oud Metha Road,
Bur Dubai, United Arab Emirates

**For Details:** text & voice
+91 9100 100 888

# MUMBAI Get-together

ముంబై లో ఉన్న తెలుగు,హిందీ,తమిళ్,కన్నడ,మలయాళం ప్రజలకు అందరికి ఆహ్వానం

## GOREGAON

OCTOBER 30TH — 6 PM

**PRAGNYA BODHINI SCHOOL**
JP NAGAR, BEHIND SONAL APARTMENTS,
NEAR RAILWAY STATION,
GOREGAON EAST, MUMBAI

## DHARAVI

OCTOBER 31ST — 5 PM

**MORNING STAR SCHOOL**
SION, DHARAVI, MUMBAI

+91 950000 1111 +9189 39 39 39 39

## PRAY FOR THE PROPOSED MEETINGS, GOD WILLING!

* SURAT
* AHMEDABAD
* DELHI
* AMRITSAR
* PUNE
* KOLKATA
* VISAKHAPATNAM
* KAKINADA
* MADANAPELLI
* ANATHAPUR
* JANGAREDDIGUDEM
* NELLORE

FOR MORE DETAILS CALL: **8939 39 3939**

# దయచేసి గమనించండి!
## సహకరించండి!

* దయచేసి మీరు M.O.లు పంపునప్పుడు మీ పూర్తి చిరునామాను ఇంగ్లీష్ క్యాపిటల్ లెటర్స్‌లో (పెద్ద అక్షరాలతో) స్పష్టంగా వ్రాయండి! మీరు పంపే రుసుము టి.వి. పరిచర్యకా? పత్రికకా? పుస్తకములు/ CDలకా/ మెమొరీకార్డ్‌లకా అనేది వ్రాయటం మరువకండి! అంతేకాక మీ ఫోన్ నంబర్‌ను కూడా తెలియజేయండి! మరియు మీ M.O.లు మాకు చేరి, మీరు కోరినవాటిని పంపుటకు కనీసం 10 నుండి 15 రోజులు పడుతుందని గుర్తించండి!
* మీ అడ్రస్‌లో మార్పు ఉన్నా, ఒకటి కంటె ఎక్కువ పత్రికలు వస్తున్నా; ఏ ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరంగా ఒక ఉత్తరముపై వ్రాసి మాకు తెలియజేయండి!
* పత్రిక విషయము, రుసుము పంపిన విషయము ఇంకా ఇతర వివరముల కొరకు మీరు ఫోన్ చేసినప్పుడు దయచేసి ఆఫీస్ నంబర్ **(0) 89 39 39 39 39** కి ఆఫీసు సమయంలో (ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్ర 5:00 గం॥ల వరకు) మాత్రమే చేయండి!
* మీ విరాళములను M.O ,D.D ,CHEQUE ద్వారా కూడా పంపించవచ్చు. D.D CHEQUE ,లను JAYAPAUAL FOUNDATIONS పేరున మాత్రమే పంపండి!
* ఒకవేళ మీరు కాష్ రూపం లో ఆన్లైన్ ద్వారా పంపిస్తే మీరు ఈ బ్యాంకు ద్వారా, ఎంత పంపారో, ఏ రోజున పంపారో అన్న విషయాలు WHATSAPP ద్వారానో లేక ఉత్తరం ద్వారానో తెలియజేయండి! అప్పుడు మీకు రసీదులు పంపుటకు సహకరించిన వారౌతారు!
* మీ విరాళములను ఈ క్రింద ఇవ్వబడిన QR CODE ను SCAN చేసుకొని GPAY /PHONE PAY ద్వారా కూడా మీ రుసుమును పంపగలరు.

GPAY:9500001111

OUR ADDRESS

JAYAPAUL FOUNDATIONS
29,NEW COLONY ROAD
VELACHERY,CH-600042

**ఈ పత్రిక ఉచితం కాదు, వార్షిక విరాళము రూ : ౨౫౦/-**

# కల్వరి దర్శనం

## టీవి పరిచర్యలలో పాలిభాగస్తులవ్వండి

గత 41 సంవత్సరములుగా వాఙ్మయ ,టీవి ,సోషల్ మీడియా మరియు ఉజ్జీవ సభలు,
గెట్ టూ గెదర్ ల ద్వారా జరుగుచున్న పరిచర్యల వలన మీరు మేలులు పొందుచున్నారు ?
మీ సహకారమును అందించుచున్నారా?

ఎటువంటి ఇతర దేశముల సహాయం కొరకు ఎదురుచూడక,టివి క్లబ్ ,మెంబర్షిప్ వంటి పద్ధతులు అనుసరించక కేవలం ప్రభువు చేత ప్రేరేపించబడిన వారి త్యాగపూరితమైన కానుకలతోనే ఈ భారభరితమైన పరిచర్యలను ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కొనసాగించున్నాము!

ఆధ్యాత్మిక మేలులు పొందుచున్న మీరు ఈ పరిచర్యలను ఆర్ధికంగా పోషించవలసి ఉన్నదని భావించి ,ప్రభు మిమ్మును ప్రేరేపించిన కొలది క్రమముగా విరాళములను పంపి ఈపరిచర్యలో పాలిభాగస్తులు అవ్వండి .

ICICI Bank | SBI | Union Bank of India

## JAYAPAUL FOUNDATIONS

| ICICI Bank | SBI | Union Bank of India |
|---|---|---|
| A/c No: 021205006901 | A/c No: 30699437837 | A/c No: 207211100000229 |
| IFSC: ICIC0000212 | IFSC: SBIN0001444 | IFSC: UBIN0820725 |
| Branch: Santhome | Branch: Kodambakkam | Branch: Kodambakkam |

Scan QR code For Offering

Google Pay PhonePe

**95 0000 1111**

JAYAPAUL FOUNDATIONS

29,New colony Road ,Back side of TCS company
Velachery-600042 For Details:089 39 39 39 39



Follow Our Social Media Pages
SUBSCRIBE - LIKE - SHARE
DR JAYAPAUL
SCAN HERE
SUBSCRIBE NOW
DR JAYAPAUL
SOCIAL MEDIA PAGES
JOIN IN ZOOM
KIDS TIME
Every Sat 7:00 PM
Details:9100909000
YouTube
@DR JAYAPAUL
www.jayapaul.org
అనుదిన ధ్యానం
ప్రతిరోజు
ఉదయం 7:00
EP: 1553
హెచ్చరిక
ప్రతిరోజు
మధ్యాహ్నం 3:00
EP: 1519
కల్వరి ప్రతిధ్వని
ప్రతిరోజు
రాత్రి 9:00
EP: 1656
మన్నా మనకు
ప్రతిరోజు
అర్ధరాత్రి 12:00
EP: 2207
ఇప్పుడు అనుదిన ధ్యానం ను ప్రతి ఉదయం హిందీ, తమిళ్, కన్నాడ, మలయాళం భాషలలో
అందించడానికి ప్రభు సహాయం చేస్తున్నాడు.
अनुदिन ध्यान
EVERY DAY
6:30 AM
EP: 221
அனுதின தியானம்
EVERY DAY
7 AM
EP: 462
ಅನುದಿನದ ಧ್ಯಾನ
EVERY DAY
7 AM
EP: 371
സ്വർഗ്ഗീയ മന്ന
EVERY DAY
6 AM
EP: 103
FACEBOOK
@DRJAYAPAUL
నేటి వాగ్ధానం
ప్రతిరోజు
ఉదయం 5:00
అనుదిన మన్నా
ప్రతిరోజు
ఉదయం 6:00
ఇదిగో మీకొక మాట
ప్రతిరోజు
మధ్యాహ్నం 12:00
దిద్దుబాటు
ప్రతిరోజు
సాయంత్రం 6:00
YouTube
DR JAYAPAUL
YOUTUBE.COM
@DRJAYAPAUL
YOUTUBE.COM
@DRJAYAPAUL
YOUTUBE.COM
@DRJAYAPAUL
YOUTUBE.COM
@DRJAYAPAUL



# కల్వరి దర్శనం

## టీవీ కార్యక్రమాలు

వీక్షించండి! ప్రార్థించండి!

**మా మూవీస్**
Everyday @ 06:30AM

**శుభవార్త**
Everyday @ 07:00PM

**ఆరాధన**
Everyday @ 08:00PM

**शुभ सन्देश**
Mon - Sat @ 07:30PM

**ഹാർവെസ്റ്റ്**
Monday@ 03:00PM

**நம்பிக்கை**
Mon - Fri @ 07:00PM

**தமிழன்**
Saturday@ 7:30 pm - Sunday@ 6pm

**ಜಾಯ್**
Thu - Sun @ 09:00PM

**জি বাংলা**
Friday@ 06:30AM

**ଆଲାନ୍‌କର**
Saturday - Sunday@ 06:30AM

ఇతర భాషల వారికి సువార్త అందించుటకు మీ సహాయ సహకారములు అందించుటకు
QR కోడ్ స్కాన్ చేయుట ద్వారా మీ కానుకలు పంపవచ్చును

Google Pay

PhonePe



95 0000 1111

*Watch - Share - Pray & Support*

For More Info: **WWW.JAYAPAUL.ORG** 89 39 39 39 39